




# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :94 బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram,


## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు



- అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ
- మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్

భోపాల్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని
మోదీని విమర్శించారు.





## ఎంతకాలం ఉంటానో తెలియదు..

- అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

వాషింగ్టన్,ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం:

నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో

## శశికళ కొత్త పార్టీ ప్రారంభం

### పేరును త్వరలో ప్రకటిస్తానని వెల్లడి

చెన్నై,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జయలలిత జయంతి సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

- ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం
- సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు,
తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.



## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆసుపత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

వరంగల్,ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు.

మిగతా 2 లో



## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

- మా నేతలను జైలులో పెడితే భయపడబోం
- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్
- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్

ఆదిలాబాద్,ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం:

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. మిగతా 2 లో



## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

హైదరాబాద్,ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం:

రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

మిగతా 2 లో



## ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

- జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం:


జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

మిగతా 2 లో

## స్కూల్స్, టెంపుల్స్ దగ్గర్లో మాంసం విక్రయాలు బంద్..

### బిహార్ ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ ఫిబ్రవరి24 ప్రజా వీక్షణం



మాంసం విక్రయాలపై బిహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూల్స్, ఇతర విద్యాసంస్థలు, దేవాలయాల పరిసరాల్లో అన్నిరకాల మాంసం విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఇటీవల బిహార్ డిప్యూటీ సీఎం, అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ విజయ్ కుమార్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం.. ఇకపై విద్యాసంస్థలు, దేవాలయాల పరిసరాల్లో మాంసం, చేపలు, గుడ్లు వంటివి అమ్మడానికి వీల్లేదు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

### బస్ టిక్కెట్ పొందే సౌకర్యం

ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,పిబ్రవరి 24 ప్రజా వీక్షణం:

టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమి[illegible]తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. మిగతా 2 లో

ప్రజావీక్షణం దినపత్రిక

# సంపాదకీయం

## ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది.

# యూత్ కాంగ్రెస్ నేతలు వీర సింహాలు

## వారు దేనికీ భయపడబోరన్న రాహుల్

భోపాల్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం)

ఢిల్లీలోని భారత్ మండపంలో ఫిబ్రవరి 10న జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో చొక్కాలు విప్పి నిరసనలు తెలిపిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యలకు కాంగ్రెస్ పాల్పడిందంటూ ఈ ఘటనపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండగా, తాజాగా ఐవైసీ కార్యకర్తలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహల్ గాంధీ మాట్లాడారు. ఐవైసీ కర్యకర్తలను అత్యంత ధైర్యవంతులైన సింహాలుగా అభివర్ణించారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు. 'షర్ట్‌లెస్' నిరసనలకు సంబంధించి యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు మంగళవారంనాడు అరెస్టు చేశారు. తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారణ జరిపి అరెస్టు చేశారు. ఆనంతరం ఆయనకు పాటియాల హౌస్ కోర్టు నాలుగు రోజుల కస్టడీ విధించింది. కాంగ్రెస్ నిరసనలకు ప్రధాన సూత్రధారి చిబ్ అని, ఇది జాతీయ భద్రత, దేశ స్వారభౌమాధికారం, సమగ్రతకు చెందని కేసు అని పోలీసులు చెబుతున్నారు. దీనిపై భోపాల్‌లో జరిగిన కిసాన్ మహాచౌపల్‌లో రాహుల్ గాంధీ స్పందించారు. యూత్ కాంగ్రెస్ సభ్యులంతా బబ్బర్ షేర్‌లు. మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదు. మీలో దేశభక్తి రక్తం ఉంది. మీరు హరిత విప్లవం తీసుకువచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చారు. ఐటీ విప్లవం తెచ్చారు. వీటన్నింటికీ మోదీ చరమగీతం పాడారు' అని రాహుల్ అన్నారు.

# కేరళ..ఇకనుంచి కేరళం

## కేంద్ర కేబినేట్ తీర్మానం

కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్టాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి.

## ఎంతకాలం ఉంటానో తెలియదు..

మొదటి పేజీ తరువాయి

గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది. తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

మొదటి పేజీ తరువాయి

బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు.

## ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

మొదటి పేజీ తరువాయి

భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు.

## స్కూల్స్, టెంపుల్స్ దగ్గర్లో మాంసం విక్రయాలు బంద్..

ఈ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజయ్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల తాను వివిధ ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా వచ్చిన ఫిర్యాదులు, సలహాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. "ప్రజలు మాంసం తినడానికి మేం వ్యతిరేకం కాదు. కానీ, వాటి నుంచి వచ్చే వాసనతో అటు విద్యార్థులు, ఇటు దేవాలయాల్లో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా టెంపుల్స్‌కు వచ్చే భక్తుల మనోభావాలకు ఇబ్బంది కలుగుతోంది. అలాగే, మాంసం షాపుల కారణంగా విద్యార్థుల హింసాత్మక ధోరణి పెరగొచ్చు. అందుకే స్కూల్స్, ఇతర విద్యాసంస్థలు, దేవాలయాలు, వాటి పరిసరాలు పరిశు భ్రంగా ఉండాలని, సామాజిక సామరస్యానికి దోహదపడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు ఈ నిబంధనల్ని అమలు చేయాలని, ఒకవేళ రూల్స్ అతిక్రమిస్తే బిహార్ మున్సిపాలిటీ యాక్ట్ 2007 ప్రకారం చర్యలు తప్పవన్నారు.అయితే, ఈ నిర్ణయాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. వీటి వెనుక దురుద్దేశాలున్నాని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో జంతువులను వధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని, అలాగే మాంసం విక్రయించేందుకు ప్రత్యేక స్థలాలు కూడా లేవని మండిపడ్డారు. వీటన్నింటినీ పరిష్కరించిన తర్వాత ఇలాంటి నిర్ణయాలు అమలు చేయాలని ప్రతిపక్ష నేతలు సూచిస్తున్నారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
బుధవారం 25 ఫిబ్రవరి 2026
www.prajaveekshanam...


### అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా

# పోలీస్ కళాబృందం విస్తృత కళా ప్రదర్శనలు

### రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న జిల్లా పోలీస్ శాఖ..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 24(ప్రజా వీక్షణం న్యూస్)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు, యువతకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో ఖామాన, కిరీడి గ్రామాలలో, కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో అనార్పల్లి, కేలికే గ్రామాలలో, పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో బొంబాయి గూడా, ఎలుకపల్లి గ్రామాలలో, దహెగాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై విక్రం ఆధ్వర్యంలో ఐనం, హాతిని గ్రామాలలో ఈ కళా ప్రదర్శనలు



నిర్వహించారు.ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం అనివార్యమని సూచించారు. రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్‌టేక్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్.ఐ లు తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా, నియమబద్ధంగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు వాంకిడి ఎస్సై మహేందర్, కెరమెరి ఎస్సై మధుకర్, పెంచికల్పేట్ ఎస్సై అనిల్, దహెగాం ఎస్సై విక్రమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.పోలీస్ కళాబృందం నుంచి సభ్యులు రోహిత్, రామ్‌చందర్, సంఘవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 24(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో ఆదివాసీ నాయకురాలి పై అక్రమ కేసును ఉపేక్షించం ఉద్యమిస్తాం మర్సకోలసరస్వతీ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ప్రెస్ మీట్ లో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీమతి మర్సకోల సరస్వతీ మాట్లాడుతూ స్పష్టమైన ప్రజల తీర్పు ఉన్న క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు జరగకుండా అధికార పార్టీ మంత్రి బి ఆర్ ఎస్ నాయకులు బాల్క.సుమన్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీల పై తప్పుడు కేసులు పెట్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయుటకు ప్రయత్నించిన వారిని నిలువరించి కౌన్సిలర్ అభ్యర్థులను కార్యాలయానికి తీసుకెళ్తున్న శ్రీమతి కోవ లక్ష్మీ గారిపై రామకృష్ణపూర్ పోలీసులు అక్రమంగా కేసు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం,మా ఆదివాసీ బిడ్డపై పెట్టిన కేసును ఎత్తివేయకుంటే ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ మరియు మిత్రపక్షానికి 14 స్థానాలతో ప్రజలు ఇచ్చిన తీర్పును రేవంత్ రెడ్డి ప్రభుత్వం శిరసావహించి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరు.వెంకన్న, కుర్సుంగే.బాలకృష్ణ,సాయి శ్రావణ్, సాలం,దీ=ూ పార్టీ మండల అధ్యక్షులు జబరి.రవీందర్,టౌన్ అధ్యక్షులు హైమద్, గుండి ఉప సర్పంచ్ సంతోష్, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హి్రవే.సందీప్,మాజీ సర్పంచ్ బండే.తుకారాం, బానోత్. బలరామ్ నాయక్, బూసి.భీమేష్,మాజీ ఎంపీటీసీలు హి్రవే.ప్రవీణ్, సత్రవేణి.మల్లేష్,దీ=ూ నాయకులు నారా ఆశన్న,రవీందర్,పొన్నాల. నారాయణ,నిసార్, సమాద్, ఆన్సర్, జబరి. రాజు తదితరులు పాల్గొన్నారు



### డాడా నగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రపంచ శాంతి అవగాహన దినోత్సవం సందర్భంగా

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ...

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 24 (ప్రజా వీక్షణం న్యూస్ )**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీ లోని డాడా నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్పీఎం స్పార్క్ సోషల్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి అవగాహన దినోత్సవం ను పురస్కరించుకొని విద్యార్థులకు బ్యాగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యాప్రతిభను పెంపొందించేందుకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ అందరికీ విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని, ఈ చిన్న సహాయం విద్యపై మరింత ఆసక్తి పెంచుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వసాకే హనుమంతు, మాట్లాడుతూ ప్రపంచ శాంతి అవగాహన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని సమాజంలో శాంతి, సహకారం, సౌభ్రాతృత్వం నెలకొనేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశాన్ని విద్యార్థుల్లో నాటాలని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం కాగజ్ నగర్ మండల్ జనరల్ సెక్రెటరీ వసాకే హనుమంతు, సిఎస్ఆర్ మేనేజర్ రేవతి, సుశీల , శివకుమార్ , హెడ్‌మాస్టర్ అజిత్ ఖాన్, తో పాటు పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్

**ప్రజా వీక్షణం దినపత్రిక ఫిబ్రవరి 24**

కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో తాగునీరు సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని మంగళవారం ప్రకాష్ నగర్ లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం పది రోజులుగా ఆరో ప్లాంట్ చెడిపోయి విద్యార్థులు త్రాగునీరు కి తీవ్ర ఇబ్బందులు పడుతూ మరియు స్నానానికి గాని, విద్యార్థులు బట్టలు ఉతుక్కోవడానికి చాలా అవస్థలు పడుతున్నారని ఈ విషయం పైన వార్డెన్ గారికి అనేకమార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా హాస్టల్లో 350 మంది విద్యార్థులు గాను ఈ నీటి సమస్యతో పాటు మెనూ కూడా సక్రమంగా పాటించట్లేదని ఇష్టం వచ్చినట్టుగా ఉండడం ఏమన్నా ప్రశ్నిస్తే విద్యార్థుల పైన మండిపడటం జరుగుతుందన్నారు . ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇలాంటి నీటి సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి, నీటి సౌరకర్యం కల్పించాలని, అలాగే మెనూ ప్రకారం పాటించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు అఖిలేష్, కార్తీక్, మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్,విక్రమ్ చందన్,గిరి వర్ధన్,మహేష్,హరిబాబు, సిద్దు,రాజేష్, ఓంకార్,రాజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.




# పోల ఫౌండేషన్ -10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**సదాశివపేట టౌన్‌ప్రజా వీక్షణం ఫిబ్రవరి 24- 26**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో మా స్వస్థలం సదాశివపేట లో నేను చదివిన పాఠశాల +ూఎజు=చీవీజుచీ ఎ×+ఎ ూజఱూూ - ూఱణూూఎ×వూూజు నందు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మా తండ్రి గారు కీ,,శే,, శ్రీ పోల బ్రహ్మానందం గారి జ్ఞాపకార్థం పోల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది



# దేవరకద్రలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

### -ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం ముందస్తు ప్రణాళిక


**దేవరకద్ర, ఫిబ్రవరి 24ప్రజా వీక్షణం:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో వచ్చే వేసవి కాలాన్ని పురస్కరించుకొని తాగు నీటి ఎద్దడి నివారణకు మున్సిపాలిటీ కార్యవర్గం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచన మేరకు మంగళవారం మున్సిపాలిటీ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డిల ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పర్యటించి ప్రజలతో చర్చించారు. అలాగే డ్రైనేజీ సమస్యలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ సత్యా నాయక్, కౌన్సిలర్ కురువ జట్రం బీరప్ప, నాయకులు పొట్టలి జగన్మోహన్ రెడ్డి, మెకానిక్ గొల్ల శీను, మాజీ వార్డు సభ్యులు రామస్వామి లతో పాటు మున్సిపాలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

**ఆర్మూర్ ప్రతినిధి,ప్రజా వీక్షణం, ఫిబ్రవరి 24 :-**



ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రేపటినుండి తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు ఐదు విజయ సూత్రాలను తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్లు

## ప్రభుత్వ పరిశీలనలో అంచనాలు

## మండలిలో ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**



గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని నీటిపారుదల శృాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానిమస్తూ.. ఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.

# కొండప్రాంతాల్లో రహదారుకలు అడవితల్లి బాట

## రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలు

## అసెంబ్లీలో ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**



గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల కోసం 'అడవితల్లి బాట' కార్యక్రమం చేపట్టినట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలవుతోందని.. దీని ద్వారా సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని మంత్రి వివరించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు తొమ్మిదో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ 'అడవితల్లి బాట' కార్యక్రమంపై ప్రశ్న లేవనెత్తారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభలో లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. మన్యం ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారని మంత్రి అన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం కోసం డోలీల ద్వారా రోగులను తరలించాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని చేపట్టారని నాదెండ్ల మనోహర్ వివరించారు. అలాగే ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల సమస్యను కొణతాల రామకృష్ణ సభలో ప్రస్తావించారు. ఈ గ్రామాల ప్రజలు రెండు రాష్టాల్లో ఓటుహక్కును కలిగి ఉన్నారన్నారు. అయితే.. ఏపీ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఒడిశా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

# నెయ్యి సేకరణలో 2020లో నిబంధనలు మార్పు

## కల్తీ వ్యవహారంపై

## తొలుత తిరుపతి ఈస్ట్ పిఎస్‌లో కేసు

## అసెంబ్లీలో కల్తీ లడ్డూ

## కేసు వివరాలు వెల్లడించిన ఆనం

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. 2014నుంచి ఈ-టెండర్ల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని తితిదే సేకరిస్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధనలను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో సేకరణ నిబంధనలను మార్చారు. 5 నెలల వ్యవధిలోనే వాటిని సవరించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. ఆవు పాల కొవ్వు ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబంధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు

# పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

## రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు

## అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**



ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

# పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

## అవసరమైన ఉపకరణాల సరఫరా

## అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**



పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రకటించారు.

# పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

## అప్రమత్తంగా ఉండాలని

## హెచ్చరించిన అటవీ అధికారులు

**రాజమండ్రి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

# మృతి చెందిన సభ్యులకు అసెంబ్లీ సంతాపం

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

మంగళవారం శాసనసభలో పలువురు దివంగత నేతలకకు నివాళి అర్పించారు. ఇటీవల మరణించిన పలువురు మాజీ శాసనసభ్యులకు సభ సంతాపం తెలియజేసింది. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, విజయవాడ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే ఆసిఫ్ పాషా, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటె సుమన్, శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండు అప్పల సూర్యనారాయణ, తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే ఈలి వరలక్ష్మి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ సంతాపం తెలిపింది.

# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

## 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం

## రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ

## ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా

## అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు

## కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు

## మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. అఈ÷ఖీఎ ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు.జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ఎ÷-లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

# ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

## యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ–షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ–ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ–ఇండియా, యాంటీ–గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.

# నైపుణ్యాభివృద్ధి..అభివృద్ధి వ్యూహం

## అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లుగా ప్రభుత్వ ఐటీఐలు

## పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక

## కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి ఒక శాఖ మాత్రమే కాదు అభివృద్ధి వ్యూహంగా మారిందన్నారు కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి. గత కొన్ని సంవత్సరాలుగా ఐటీఐలు మరియు శిక్షణా మౌలిక వసతులను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లు గా మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాలు, డిజిటల్ పరికరాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలను అమలు చేస్తున్నామని వివరించారు. కన్హా శాంతి వనంలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటిషన్ 2025?26 దక్షిణ ప్రాంత పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎ÷–లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ క్రాంతి వేస్లీ, ఐఏఎస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సౌత్ ఇండియా స్థాయి పోటీలలో మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో 350కి పైగా పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా 123 మంది యువతులు పాల్గొనడం ప్రోత్సాహకరంగా నిలిచింది. సంప్రదాయంగా పురుషాధిక్యంగా భావించే కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ప్లంబింగ్, హీటింగ్ వంటి రంగాల్లో 20 మంది మహిళలు పోటీ చేయడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలిచింది. 3డి డిజిటల్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోనమస్ మొబైల్ రోబోటిక్, బ్యూటీ థెరపీ, బ్రిక్ లేయింగ్, కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు మంత్రి గారు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ రోజు కేవలం సర్టిఫికెట్ల గురించినది కాదు. ఇది కృషి, క్రమశిక్షణ, అంకితభావం మరియు ప్రతిభను గౌరవించే రోజు. ఇక్కడ ఉన్న యువతను చూసినప్పుడు దేశ భవిష్యత్తుపై అపారమైన విశ్వాసం కలుగుతోంది అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తోందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కరణ సామర్థ్యం, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను శిక్షణలో భాగం చేశామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేంద్రంగా ఎదిగిందని, అందుకే ంఎ, రోబోటిక్స్, మెకాట్రానిక్స్, డేటా అనలిటిక్స్, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. 'నైపుణ్యాభివృద్ధి కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, సాధికారత కోసం కూడా. ఒక యువకుడు లేదా యువతి నైపుణ్యం నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, గౌరవం వస్తుంది, స్వతంత్రత సాధ్యమవుతుంది. నైపుణ్యం ఉన్న వారు అవకాశాల కోసం ఎదురుచూడరు, వారు అవకాశాలను సృష్టిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

# అంబర్‌పేటలో తీవ్ర విషాదం

## కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య

## హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం

## ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరు ఎన్నో ఏళ్లుగా హోటల్ బిజినెస్ చేస్తున్నారు. కానీ ఏం కష్టం వచ్చిందో తెలియదు? అర్ధాంతరంగా ఈ కుటుంబం తనువు చాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ మృతికి ఆర్థిక భారం కారణం అంటూ సూసైడ్ నోట్ రాశారు. నిజంగానే వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? లేక పరువు పోతుందేమోనన్న భయంతో ముగ్గురు సూసైడ్‌కు పాల్పడ్డారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంబర్ పేట్ లోని బాపూజీ నగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ల్యాండ్ మార్క్ హోటల్ యజమాని కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య పాల్పడ్డారు. మృతులను రామ్‌రాజ్, మాధవి, శశాంక్‌గా గుర్తించారు. హైదరాబాద్ అంబర్ పేట్‌లో ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని రామ్‌రాజ్ ఫ్యామిలీ సూసైడ్ చేసుకున్న వార్త స్థానికంగా కలకలం సృష్టించింది. రామ్ రాజ్ ఫ్యామిలీ ఎన్నో ఏళ్లుగా అంబర్‌పేట్‌లోనే నివాసం ఉంటున్నారు. సొంతిల్లు.. పెద్ద భవనం.. కోట్లలో ఆస్తులు ఉన్నాయి. కానీ ముగ్గురు సూసైడ్ చేసుకోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.. రామ్ రాజ్ ముందు భార్య మాధవిని చంపి, అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. మరోవైపు రామ్‌రాజ్ కుమారుడు శశాంక్ తన ఎడమ చేయి కోసుకుని సూసైడ్ చేసుకున్నాడు. కానీ అతను చనిపోకపోవడంతో ఇంట్లోనే ఉరేసుకున్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నట్టు రామ్‌రాజ్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. తన ఆస్తులు మొత్తం తన కూతురికేనంటూ వీలునామా కూడా రాసినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్‌రాజ్ కూతురు అమూల్య కొంపల్లిలో ఉంటున్నట్లు తెలుస్తోంది. సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు పోలీసులు. రామ్‌రాజ్ కూతురు ఏదైనా కోణంలో అనుమానం వ్యక్తం చేస్తే.. ఆ దిశగా కూడా విచారణ చేస్తామని చెప్పారు పోలీసులు. ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని కుటుంబం మృతిపై రామ్‌రాజ్ అన్న జగదీశ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులు పెద్ద సమస్య కాదని, తమది వెల్ సెటిల్డ్ కుటుంబం అని చెప్పారు. తమకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవంటున్నారు జగదీష్. నా తమ్ముడు ఫ్యామిలీ సూసైడ్ ఎందుకు చేసుకున్నారో.. అసలు ఏం జరిగిందో తెలియడం లేదని కంటతడి పెట్టారు. మరోవైపు తెల్లవారు 3 గంటల 15 నిమిషాలకు రవి అనే మిత్రుడికి రామ్ రాజ్ వాట్సాప్‌లో సూసైడ్ చేసుకున్నామని మెసేజ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన మిత్రుడు రామ్ రాజ్ ఇంటికి వచ్చి చూసేసరికి భార్యభర్తలు ఇద్దరు ఉరేసుకుని కనిపించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు రవి. రామ్ రాజ్.. అంబర్‌పేట్‌లో ల్యాండ్ మార్క్ హోటల్, మల్లేపల్లిలో బిరియాని సెంటర్, మల్లాపూర్‌లో కింగ్స్ హోటల్, చక్రిపురంలో మరొక హోటల్ నిర్వహిస్తున్నారు. ఐతే ఎవరైనా అప్పులు ఇచ్చిన వారు భయపెడితే చనిపోయారా? ఎవరైనా భయపెట్టారా? ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

# కల్తీ నెయ్యిపై తలోమాట

## హెరిటేజ్ వ్యవహారంపై ఎందుకీ దాపరకిం-లోకేశ్ తీరుపై మండిపడ్డ బొత్స

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

నారా లోకేష్ వ్యాఖ్యలపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కౌంటర్ ఇచ్చారు. వెయ్యిలోపు కిలో నెయ్యి దొరికితే కల్తీ అని లోకేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'హెరిటేజ్ 750 ఎంఎల్ నెయ్యి రిలయన్స్‌లో 456కి దొరుకుతుంది. హెరిటేజ్‌లో లీటర్ ఆవు నెయ్యి 608 రూపాయలకు దొరుకుతుంది. మరి మీరు అమ్మేది కల్తీనా?' అంటూ బొత్స ప్రశ్నించారు. హెరిటేజ్ వెబ్‌సైట్‌ని ఎందుకు మర్చారో లోకేష్ చెప్పాలన్నారు. మొదట ఇందాపూర్‌ని మ్యాన్‌ఫాక్చర్ అని చెప్పారు. తర్వాత కో మ్యాన్‌ఫ్యాక్చర్ అని ఎందుకు మర్చారు అంటూ బొత్స నిలదీశారు. శాసన మండలిలో టీడీపీ ఎమ్మెల్సీకి బొత్స స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మండలిలో శాంతి భద్రతల అంశం చర్చలో సంబంధం లేని అంశాలను టీడీపీ ప్రస్తావించింది. 'వైఎస్సార్ తండ్రిని ఎవరు చంపారు?. తన తండ్రిని చంపిన వారిపై వైఎస్సార్ కక్ష తీర్చుకుని ఉంటే ఈ రోజు ఇలా మాట్లాడి ఉండేవారా?. సభకు సంబంధం లేని అంశాలను ప్రస్తావించడం సరికాదని బొత్స మండిపడ్డారు.

# ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు

## హాల్‌టిక్కెట్ చూపిస్తే కోరిన చోట స్టాప్

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో స్టాప్ లేకున్నా.. కోరిన చోట బస్సులు ఆపి విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు

## విద్యార్థులతో పవన, అయ్యన్నల ఫోటో

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 30 మంది 9వ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అసెంబ్లీ జరుగుతున్న తీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఫొటోలు దిగారు. పాఠశాల సోషల్ టీచర్ మాజేటి వెంకటేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయురాలు స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.



# కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత

## గోరక్షక్ కార్యకర్తల రాకతో ఉద్రిక్తత

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

రాజేంద్రనగర్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో భారీ కంటైనర్‌లో గోవులను తరలిస్తుండగా గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కంటైనర్ డ్రైవర్‌పై స్థానికులు, గోరక్షక్ కార్యకర్తలు దాడికి దిగారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగడంతో ఉద్రిక్తత నెలకొంది. భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గోవులను గోశాలకు తరలించాలని గో రక్షక్ కార్యకర్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కస్తూర్బా పాఠశాలల సమస్యలపై తక్షణ స్పందన

## మంత్రి లోకేశ్‌ను అభినందించిన హైకోర్టు

**అమరావతి,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

## నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా హామీలు

## ప్రతి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం

## అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి

చెన్నై,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్నాడీఎంకే హామీల వర్షం కురిపించింది. నేరుగా ఆర్థిక సాయం, సబ్సిడీల పెంపు, రుణాల మాఫీ, నిరుద్యోగులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, చిరు వ్యాపారాలను ఆదుకోవడం వంటి కీలక హామీలను అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందిస్తామని, ఎప్లాంయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో పేరు నమోదు చేసుకుని ఉద్యోగం కోసం వేచిచూస్తున్న వారికి నెలవారీ సాయంగా రూ.2,000 చొప్పున ఇస్తామని, హైయర్ సెకండరీ వరకూ చదివి ఎంఎ÷-లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో పేరు నమోదు చేసుకున్న వారికి రూ.1,000 చొప్పున నెలవారీ సాయం అందిస్తామని పళనిస్వామి తెలిపారు. ఏటా చేపలవేటపై నిషేధం ఉన్న కాలంలో మత్స్యకారులకు ఇచ్చే సాయాన్ని రూ.8,000 నుంచి రూ.12,000కు పెంచుతామని పళనిస్వామి ప్రకటించారు. దీనితో పాటు ఏటా పొంగల్‌కు ఇచ్చే గిఫ్ట్ హ్యాంపర్‌కు అదనంగా మరో వెయ్యి రూపాయలు ఇస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని 300 యూనిట్ల నుంచి 450 యూనిట్లకు పెంచుతామని, పవర్ లూమ్ నేత కార్మికులకు ఉచిత విద్యుత్ పరిమితిని 1,000 యూనిట్ల నుంచి 1,400 యూనిట్లకు పెంచుతామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో పేమ్‌మెంట్ల మీద వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారులు సహకార బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు.

# ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

## ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం

## లొంగిన మావోయిస్టులు దేవీజీ, రాజిరెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):



మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

## భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు

## పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

# హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

## 16 రాష్ట్రాల్లోని 104 మంది

## సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు.

# వైరాలో భారీగా గంజాయి పట్టివేత

## వాహనాల తనిఖీలో

## పట్టుబడ్డ వైనం

ఖమ్మం,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.

# కన్నతల్లి కరకశత్వం

## రెండునెలల చిన్నారి కిరాతక హత్య

## కట్టెల పొయ్యిలో వేసి హతం

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

# హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

## తయారీదారును పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

# కోటి ఎస్‌బిఐ ఎటిఎం కాల్పుల ఘటన

## కేసును ఛేదించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## నిందితులను వేటాడి పట్టుకున్న బృందాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

# పెళ్లి పేరుతో యువతులకు మోసం

## వెలుగులోకి వచ్చిన యువకుడి బాగోతం

## ఉప్పల్‌లో ఓ పాస్టర్‌పై మహిళ ఫిర్యాదు

## రంగంలోకి దిగి దర్యాప్తుచేస్తున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజా వీక్షణం):

పెళ్లి పేరుతో యువతులకు వల వేస్తున్నారు కేటుగాళ్లు. వారిని శారీరకంగా ఉపయోగించుకుని.. పైగా డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనలు రెండు వెలుగులోకి వచ్చాయి. షాదీ డాట్ కామ్‌లో పరిచయం చేసుకుని మహిళలను మోసం చేస్తున్న వ్యక్తిపై ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. మరోవైపు ప్రేమ పేరుతో వల విసురుతున్న ఓ పాస్టర్ బాగోతం వెలుగులోకి వచ్చింది. పెళ్లి కోసం ఈ మధ్య చాలా మంది మ్యారేజ్ వెబ్‌సైట్లను ఆశ్రయిస్తున్నారు. అందులో షాదీ డాట్ కామ్ కూడా ఒకటి. కానీ కొంత మంది కేటుగాళ్లు.. ఆయా వెబ్‌సైట్స్‌లో తమను తాము పెళ్లి కాని యువకులుగా రిజిస్టర్ చేసుకుంటున్నారు. ఆ తర్వాత మెల్లగా ఫోన్ నంబర్ సేకరించి.. మాయమాటలతో యువతులకు వల విసురుతున్నారు. ఐతే ఒంటరి మహిళలనే వారు టార్గెట్ చేస్తూ అందిన కాడికి దోచేస్తున్నారు. చిన్న రంగా నాయక్ హైదరాబాద్ మల్కాజిగిరిలో ఉంటున్నాడు. షాదీ డాట్ కామ్‌లో ఒంటరి మహిళలను ఇతడు టార్గెట్ చేసుకుంటున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మిస్తాడు. తన మాయ మాటలతో నిజంగానే పెళ్లి చేసుకుంటానని నమ్మేలా చేయడం ఇతని స్పెషాలిటీ. అలాగే బాలాపూర్ మండలం మీర్‌పేట్‌లో ఉండే భవానీ అనే మహిళకు వల విసిరాడు. ఆమె ఫోన్ నంబర్ తీసుకుని.. పెళ్లి చేసుకుంటానని పూర్తిగా నమ్మించాడు. చివరకు తనకు ఖర్చులు ఉన్నాయంటూ క్రమక్రమంగా ఆమె వద్ద నుంచి 30 లక్షల రూపాయల వరకు వసూలు చేశాడు. తన ఖర్చుల కోసం అవసరాలు తీరిపోగానే.. ఇల్లు నిర్మించుకుందామని చెప్పాడు. కానీ డబ్బులు తీసుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో భవానీ షాకైంది. గతంలోనూ ఇలాగే తప్పుడు పేర్లతో షాదీ డాట్ కామ్‌లో చిన్న రంగనాయక్ పలువురు మహిళలను మోసం చేసినట్లు భవానీ గుర్తించింది. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేసిన కఠిన శిక్ష పడేలా చేయాలని కోరుతోంది. మరోవైపు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఓ పాస్టర్ బాగోతం వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యకు విడాకులు ఇచ్చేసి.. ప్రేమ పేరుతో మహిళలకు వల విసురుతున్నాడు. అతని పేరు సందీప్ వడేగర్. ఉప్పల్‌లో నివాసం ఉంటూ లివింగ్ వే చర్చి పాస్టర్‌గా పని చేస్తున్నాడు. తన భార్యకు విడాకులు ఇచ్చేశాడు. ప్రేమ, పెళ్లి పేరుతో ఓ మహిళను ట్రాప్ చేశాడు. ఆమెకు శారీరకంగా దగ్గరయ్యాడు. ఆమె ప్రభుత్వోద్యోగం చేస్తుండడంతో వచ్చిన జీతం తీసుకుంటూ ఆమెను నిత్యం వేధిస్తున్నాడు. ఐతే అతని వేధింపులు తట్టుకోలేక పాస్టర్ సందీప్ ఆగడాలపై ఆ మహిళ ఆరా తీసింది. సందీప్‌కు అతని స్నేహితుడి భార్యతో వివాహేతర బంధం ఉన్నట్లు గుర్తించింది. దీనిపై అతన్ని నిలదీయడంతో ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించాడు.

# ఓసిల మహా ధర్నాకు అనూహ్య స్పందన, విజయవంతం చేసిన ఓసి ఐకాస జాతీయ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**ప్రజా వీక్షణం న్యూఢిల్లీ ప్రతినిధి**

ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సంపూర్ణంగా పటిష్ట అమలుకు జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ, రైతుకు గిట్టుబాటు ధరకు రైతు భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలనే ప్రధాన డిమాండ్ల తో జంతర్ మంతర్ వద్ద సోమవారం జాతీయ స్థాయిలో నిర్వహించిన ఓసిల మహాధర్నాకు అనూహ్య స్పందన లభించిందని, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఓసి జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డిలు మంగళవారం నిర్వహించిన ఢిల్లీ ఆంధ్రభవన్ మీడియా సమావేశంలో తెలిపారు.రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అసత్య ప్రచారాలు చేస్తున్న కుట్రలను సాగానివ్వబోమని , దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు పలువురు ఓసి ఐకాస జాతీయ రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు. ఓసి పేదల న్యాయమైన డిమాండ్ల సాధనకు సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా నిర్వహించారు.వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ఓసి ఐకాస రాష్ట్ర నాయకులుమహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఓసి ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, జాతీయ చైర్మన్ నల్లా సంజీవ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడి శెట్టి పశుపతి, జేఏసీ గౌరవ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గంగు ఉపేంద్ర శర్మ, బుస్సా శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వ బోమని స్పష్టం చేశారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఓసిల జనాభా 22శాతం ఉంటుందని ఇందులో సయ్యద్, పఠాన్ లు ఉన్నారని స్వార్థ రాజకీయ ప్రయోజనాల ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లను పలుచన చేయాలనే కుయుక్తులను సాగనివ్వబోమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓసిలకు నేటికీ రాజకీయ రిజర్వేషన్లు లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం ఎదుటివారి ఆర్థిక అంగ బలం ముందు ఓసి అభ్యర్థులు సరితూగ లేక జనరల్ స్థానాల్లో కనీసం 20 శాతం సీట్లు కూడా గెలుచుకోలేక పోతున్నారని పోలాడి రామారావు తోపాటు ఐకాస నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఓటుబ్యాంకు రాజకీయాల తో ఓసి లకు నేటికీ తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలన్నదే తమ ఓసి జేఏసీ ధ్యేయమని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్లు ఓసి లకు కూడా కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఆ వర్గాల వారితోనే వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్



సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలని ,డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్ల లో పేదలకు సంపూర్ణ న్యాయం జరగడం లేదని అందువల్ల అన్ని వర్గాల పేద విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో న్యాయం కోసం అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ పద్దతి అమలు చేయాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. రైతుల భీమావయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించటానికి రైతు భాగస్వామ్యంతో ప్రత్యేక చట్టం తేవాలని సూచించారు, జాతీయ ఉపాధి హామీ పథకం ను వ్యవసాయ రంగం తో అనుసందానించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందు కోసమే దేశరాజధాని ఢిల్లీ వేదిక గా ఈనాటి ధర్నా నిర్వహించామని వెల్లడించారు. తాము వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించినా ఏ ఒక్క రాజకీయ పార్టీల ఓసి ప్రజాప్రతినిధులు హాజరకాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి రాబోయే ఎన్నికల్లో మా దెబ్బకు అబ్బో అనే విధంగా దీటుగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ఓసి ఐకాస జాతీయ,రాష్ట్ర నాయకులు పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల తో పాటు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు చందు పట్ల నరసింహా రెడ్డి , జాతీయ కార్యదర్శి గొట్టెముక్కుల ప్రభాకర్ రెడ్డి, ప్రవాసాంధ్రుల ఓసి ఐకాస నాయకులు కూరతోట సురేందర్ రెడ్డి, రావుల నరసింహ రెడ్డి పాల్గొన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని ఆరు నెలలు గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వాలను స్పందింప జేస్తామని హెచ్చరించారు.

# వార్డు సభ్యులకు జిపి విధులపై శిక్షణా

**ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా నిర్వాహకులు జే.భారత్ స్వరూప్, ఏ.ప్రవీణ్, ఏ.శ్రీకాంత్, సూర్య సురేష్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ విధులు, నిధులు, వినియోగం, 24 అంశాలపై అవగాహనా కలిగించారు. గ్రామాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ప్రతిపాదన చేయాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణ, ఎంపీ గంగామోహన్, ఏపీవో ఇందిరా, పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.




# సీఎం కప్ బేస్ బాల్ సాఫ్ట్బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సుద్దపల్లి విద్యార్థులు

**ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

హైదరాబాదులో నిర్వహించిన సీఎం కప్ బేస్ బాల్, మెదక్ లో నిర్వహించిన సాఫ్ట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో సుద్ధపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించడంతో వారిని ప్రిన్సిపల్ నళిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, వనిత, పిడో జోష్ణ, పిఈటి నర్మద, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ మౌనిక, ఉపాధ్యాయ బృందం అభినందించారు



# ప్రజా ప్రతినిధుల ములకత్

**హైదరాబాద్,ప్రతినిధి,ఫిబ్రవరి 24 ప్రజా వీక్షణం :**

మంగళవారం రోజున రాష్ట్ర ఎన్ హెచ్ ఎం జేఏసీ పిలుపుమేరకు ప్రజా ప్రతినిధుల ములాకత్ లో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకోబడిన గ్రామ సర్పంచులందరికీ ఉద్యోగస్తుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకోబడినది అందులో భాగంగా హనుమకొండ జిల్లాలో ధర్మసాగర్ మండల్ లో గ్రామ సర్పంచ్ అయిన మాచర్ల జ్యోతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసుకొని ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తుల సమస్యలని వారికి వివరించి ఎమ్మెల్యే గారి దృష్టికి అలాగే మినిస్టర్ల దృష్టికి అలాగే చీఫ్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి రెగ్యులరైజ్ చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలని వారిని కోరడం జరిగినది.సానుకూలంగా స్పందిస్తూ ప్రతి గ్రామంలో ఈరోజు ప్రజల ఆరోగ్యం బాగుంది అంటే మీ ఎనలేని సేవ ఎంతో ఉంది అని గుర్తిస్తూ కరోనా కష్టకాలంలో కూడా మీ సేవలో మర్చిపోలేనివని ప్రజలలో నుండి మీ ఎన్ హెచ్ ఎం డిపార్ట్మెంట్ కి అందరూ కూడా సానుకూలంగా స్పందిస్తున్నారని గ్రామ సర్పంచ్ గారి గుర్తు చేయడం గమనార్హం. అలాగే తమ గ్రామ సర్పంచి పరిధిలో ఉన్న రెండు సబ్ సెంటర్ లోని ఉపకేంద్ర మరమ్మత్తులు చేసి, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ డాక్టర్ పుట్ట మహేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి వివిధ దశల్లో రాష్ట్ర స్థాయి వరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ ఉద్యోగాన్ని నిర్వహిస్తున్న క్రమంలో పని భారం ఉన్నప్పటికీ, జీతం సక్రమంగా లేనప్పటికీ, ఆరోగ్య భద్రత లేనప్పటికీ, మహిళా ఉద్యోగులకు 180 రోజుల పెయిడ్ మెటర్నిటీ లీవ్స్ లేనప్పటికీ, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కి గత నాలుగైదు నెలల జీతం లేనప్పటికీ, వివిధ క్యాడర్లో ఉన్న ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ ఇబ్బందులు పడుతున్నప్పటికీ,




వారు పనిచేసే దగ్గర మౌలిక సదుపాయాలు లేనప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకి సేవలు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని గుర్తు చేశారు. దయచేసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ని విన్నవించుకోవడం ఏమనగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులందరినీ డాక్టర్ నుండి సెక్యూరిటీ గార్డ్ వరకి ప్రతి ఒక్క ఎన్ హెచ్ ఎం ఉద్యోగిని విశాల హృదయంతో మమ్మల్ని గుర్తించుకొని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్ ఏఎన్ఎమ్స్ సుజాత, ప్రశాంతి, అరుణ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ జన్మదిన వేడుకలు.. శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వార్డు సభ్యులు

**ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ ఫంక్షన్ హాల్ లో సోమవారం 14వ వార్డు సభ్యులు పిట్ల దయాకర్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ కు సర్పంచ్ గాండ్ల. రాజేష్, ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్, వార్డు సభ్యులు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మాజీ ఎంపీపీ లింగ గౌడ్, విద్యాసాగర్, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# పెర్కిట్ బస్టాండ్‌లో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

## త్రాగునీటి సమస్య పట్టించుకోని డి ఎం

**ఆర్మూర్ ప్రతినిధి, ప్రజా వీక్షణం, ఫిబ్రవరి 24 :-**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ బస్టాండ్ సమస్యల వలయంగా మారింది. తగిన ఆదాయం ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని, పెరిగిపోతున్న సమస్యలుప్రయాణికుల సహనానికి పరీక్షగా మారాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెర్కిట్ బస్టాండ్ పరిసరాలు రోజురోజుకు మరింత దారుణంగా మారుతున్నాయి. ఎన్నిసార్లు మీడియా ద్వారా వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించక పోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ముఖ్యంగా రోజూ వచ్చిపోయే వందలాది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపైకి వస్తున్న మురుగు నీళ్లు బస్టాండ్ ముందు భాగంలో మోరి నీళు రోడ్లపైకి వచ్చి నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రయాణికులు నిలబడలేక, నడవలేక తీవ్ర అసహనానికి గురవుతున్నారు. నిల్వ నీళ్ల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, ప్రయాణికులతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. బస్టాండ్‌లోకి బస్సులు వచ్చి వెళ్లే సమయంలో మురికి నీళ్లు ప్రయాణికులపై పడుతున్నాయి. దీంతో మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందికి



గురవుతున్నారు.ఎన్నిసార్లు వార్తలొచ్చినా పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకుని, డ్రైనేజ్ శుభ్రపరిచే పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బస్టాండ్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అలాగే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

## -మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్..

**దేవరకద్ర, ఫిబ్రవరి 24 ప్రజా వీక్షణం:**



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ దుమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డి లు అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ లోని తాయమ్మ వీధిలో నెలకొన్న సమస్యలను మంగళవారం వారు మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో మాట్లాడి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే అక్కడున్న సమస్యలను వారు స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు విద్యతో పాటు ఆటలు ముఖ్యం:



**(హైదరాబాద్ ప్రజా వీక్షణం దినపత్రిక ఫిబ్రవరి 24 తుక్కుగూడ )**

జవీ క్రీడా కప్ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలు ప్రారంభం.విద్యార్థులతో మమేకమైన మాజీ లెక్చరర్ కిచ్చెన్న విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమని మాజీ లెక్చరర్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ ఖూ= వెంచర్ లో... రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఏ వయసు వారైనా రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కిచ్చెన్నగారు సూచించారు. రాష్ట్ర స్థాయి అండర్ 14, 17,19 స్థాయి స్కేటింగ్ పోటీల్లో 400మంది చిన్నారులు పాల్గొన్నారు. ప్రతీ విద్యార్థిని అప్యాయంగా పలకరించి... బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని పిల్లలను ఆశీర్వాదించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు సహా విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
బుధవారం 25 ఫిబ్రవరి 2026
www.prajaveekshanam.in

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ప్రజా వీక్షణం న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 24.




ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 24 :

జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నిజామాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 36,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ




తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, గంగాధర్, ఉమా మహేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు..



## కళాశాల విద్యార్థులకు అవగాహన

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఉట్నూర్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా సోమవారము కస్తూర్బా కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకులు బుర్ర మానస, వేముగంటి పూర్ణిమ, విద్యార్థులు అవగాహనా నిర్వహించి, కరపత్రాలు అందజేశారు. విద్యా సౌకర్యాల గురించి వివరించారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత హాస్టల్ వసతి, పోషకాహారం, పాఠ్యేతర కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్, ఎన్సిసి కార్యక్రమాలు, ఇంపాక్ట్ మీటింగ్స్, ఇగ్నైట్ ఫెస్ట్, రాక్ క్లైంబింగ్, క్రీడలు, భారత్ దురదర్శన్ ప్రత్యేక కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి విద్యను అభ్యసించి, తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అధ్యాపకులు దిశానిర్దేశం చేశారు.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

తెలంగాణా రాష్ట్ర క్రీడల పాఠశాలలు హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరంనకు 4.వ తరగతిలో ప్రవేశానికి గాను ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు/ బాల బాలికలు వెబ్ సైట్ లో మార్చి 4 లోపుగా ఫ్ట్రజూం:7/స్ట్రంర్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఊఅ/ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని మండల స్థాయి, జిల్లా స్థాయి సెలెక్షన్స్ లోఖ పాల్గొనాలని మంగళవారం జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ఉండి, నాటికీ 3వ తరగతి నందు ఉత్తీర్ణులై ఉండాలి. 13-03-2026 నుండి 17-03-2026 వరకు మండల స్థాయి సెలెక్షన్ సంబందిత మండల విద్యాధికారి ఆద్వర్యములో నిర్వహిస్తారు. మిగతా వివరాలకు ఈ నెంబర్లను 9440239783, 7569207411 సంప్రదించగలరు.

# కలెక్టర్, సీ.పీలతో భేటీ అయిన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్

ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 24 :

రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మంగళవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్యలతో భేటీ అయ్యారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు పకడ్బందీగా అమలయ్యేలా చొరవ చూపాలని, మైనార్టీల భద్రతకు, బాధితులకు న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని చైర్మన్ ఈ సందర్భంగా సూచించారు. మైనార్టీ విద్యాలయాలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చూడాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. చైర్మన్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి ఉన్నారు.



# విద్యార్థులు.. ఆలయ సందర్శనం

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం శ్రీ భాష్యం పాఠశాల విద్యార్థులు సోమవారం క్షేత్ర పర్యటనలో భాగంగా శ్రీ అపురూప వేంకటేశ్వర్ల స్వామివారిని దర్శించారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కరస్పండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



# ముడుమాల్ గ్రామంలో అక్రమంగా ఇసుక మరియు మట్టి తరలింపు

## ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు...

ప్రజా వీక్షణం న్యూస్ కృష్ణ..

.నారాయణ పేట జిల్లా



మండలంలోని ముడుమాల్ గ్రామంలో అక్రమంగా ఇసుక మరియు ఎర్ర మట్టిను ఎలాంటి అనుమతులు లేకుండా పగలు రాత్రి అని తేడా లేకుండ రోజు 100నుండి 200ట్రిపర్స్ మోరం ను వివిధ గ్రామాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అలాగేకృష్ణ నదిలో ఇసుక ను తవ్వి కర్ణాటక రాష్ట్రానికి తరలించి వేలకు వేలు సంపాదన చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వానికి గండి పెడుతున్నారు. ఇట్టి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను మరియు మొరంను మండల అధికారులకు చెబితే వారు పట్టించుకోవడంలేదని అందుకే అ గ్రామ ప్రజలు అందరూ కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశామని వారు తెలిపారు.

www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ లో

# ములుగుపల్లి పాఠశాల ముందంజ

భూపాల్ పల్లి ప్రజా వీక్షణం ప్రతినిధి

స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ 2025-26 రేటింగ్ లో మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విభాగం లో జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచి జిల్లా స్థాయిలో అవార్డు ప్రశంసా పత్రం ను జిల్లా కలెక్టర్ మరియు డి ఈ ఓ రాజేందర్ చేతుల మీదుగా అందుకోవడం గర్వము గా ఉందని ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివ రావు అన్నారు మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ ఉన్నత పాఠశాలలకు నీటి వసతి మరుగుదొడ్లు హ్యాండ్ వాష్ బిహేవియర్ చేంజ్ కెపాసిటీ బిల్డింగ్ మిషన్ లైఫ్ కార్యక్రమాల లో రేటింగ్ ఇవ్వడం జరిగిందని ములుగు పల్లి ఉన్నత పాఠశాల 94.40 శాతం తో జిల్లాలోనే అగ్ర స్థానం లో నిలిచిందని హెచ్ ఎం సాంబశివ రావు అన్నారు ఇదే స్ఫూర్తి తో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో పోటీ పడడానికి సిద్ధంగా ఉన్నామని ఉన్నారు ఉపాధ్యాయుల సహకారం స్కావెంజర్స్ పని తీరు వల్లే జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించామని అన్నారు జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్ ఉపాధ్యాయ బృదం దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్ నాయక్ సక్కరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్ర కళ పెనుకుల యాదగిరి గొంతి సుధాకర్ రెడ్డి పోడేటి వెంకటేశ్ ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ సి ఆర్ పి బాబు రెడ్డి విద్యార్థులు హర్షం వ్యక్తము చేసారు




# యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు.- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రజా వీక్షణం న్యూస్ ఆదిలాబాద్ :



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని,పట్టణ విస్తీర్ణంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ విమానాశ్రయం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహదారుల మళ్లింపు,విద్యుత్ లైన్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ,విద్యుత్,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భూసేకరణలో భాగంగా ప్రభావితమయ్యే వ్యవసాయ భూములకు సంబంధించి పూర్తి స్థాయి అంచనాలతో కూడిన నివేదికలను తక్షణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,ప్రాజెక్టు ఆలస్యం కాకుండా ప్రతి అడుగులోనూ పారదర్శకత పాటించాలని అధికారులను కోరారు.ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనుల్లో నెలకొన్న సాంకేతిక అడ్డంకులను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు,నిధుల విషయంలో తాము నిరంతరం పర్యవేక్షిస్తున్నామని,త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్రయం ఒక వరంలా మారుతుందని అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ,విమానాశ్రయం రాకతో ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా,ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా,కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని,దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి,రాజేశ్వర్,ఆర్డీఓ స్రవంతి,వివిధ శాఖల ఉన్నతాధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష దాడిలో పసికందు మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో కులవివక్షతో మహిళపై దాడి చేసి పసికందు మరణానికి సంభందించిన ఘటన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర మండల రజక సంఘం, బీసీ, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన జరిపారు.



# బాల్క సుమన్ తో అదిలాబాద్ జిల్లా జైల్లో కేటిఆర్ పరామర్శ

ప్రజా వీక్షణం న్యూస్ ఆదిలాబాద్ :

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఆదిలాబాద్ జిల్లా జైలు సందర్శించి బాల్క సుమన్ ను కలిసి పరామర్శించారు.మాజీమంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా సుమన్ ని కలిసి పరామర్శించారు.తన యోగక్షేమాలను అడిగి తెలుసుకుని.మీడియా ముందు పలు విషయాలను వెల్లడించాడు.



# సమస్యల పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్ల నిరసన

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాదులో సోమవారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసుల వైఖరిని నిర్వహిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు నాయకులు బిక్షపతి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం సమస్యలపై సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలని కోరారు.



# వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణా కార్యక్రమం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య వైద్యాధికారులకు, ఆరోగ్య కార్యకర్తల, స్టాఫ్ నర్స్ లకు సిపిఆర్ (కార్డియాక్ పల్మనరీ రీ సస్టియేషన్) పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో చేసే పద్ధతి, గుండె ఆగినప్పుడు, శ్వాసక్రియ ఆగినప్పుడు వెంటనే ప్రాణాలు కాపాడడానికి చేసే ప్రక్రియ, వ్యక్తిని నేలపై పడుకోబెట్టి, చాతి మధ్య భాగంలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు నొక్కాలి, రెండుసార్లు నోటి ద్వారా శ్వాస అందించాలి, ఇలా చేయడం ద్వారా మెదడుకు గుండెకు రక్త ప్రసరణ జరిగి వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రామకృష్ణ, అనిత, వేణుమాధవ్, ఆర్బిఎస్ కే వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.




# ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్లతో విసి సమావేశం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్



ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ ఇతర అంశాలపై హైదరాబాద్ నుంచి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.మేముఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్ఎస్ సీ, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాలకు పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో తాగు నీరు, సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. సమగ్ర శిక్ష, పీఎం శ్రీ కింద ఆయా జిల్లాలో ఎంపికన విద్యాలయాల్లో చేపట్టిన పనుల పురోగతి పై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనుల పురోగతి పై ఆరా తీశారు. స్థల సేకరణ ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాలు పరిశీలించామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మొత్తం రేపటి (బుధవారం) నుంచి మార్చి 16వ తేదీ 4046 వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 4060 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం కలిపి 8106 విద్యార్థులు 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి14వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7,317మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, డీఐఈఓ శరత్ కుమార్, డీపీవో షరీఫుద్దిన్, డీటీఓలు లక్ష్మణ్, నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ రజిత, టీజీ ఈడబ్ల్యూఐడీసీ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, వేణు, ఆర్టీసీ, సెస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 16 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఉన్నారు.





# సూపర్ 8 తొలిపోరులో శ్రీలంక చిత్తు

## ఇప్పుడు పాక్‌ను అదే తరహాలో ఓడించిన ఇంగ్లాడ్

## హ్యారీ బ్రూక్ అద్వితీయ సెంచరీతో గెలుపు

సూపర్ 8 తొలిపోరులో శ్రీలంకను చిత్తు చేసిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ పని పట్టింది. పల్లెకెలె స్టేడియంలో హ్యారీ బ్రూక్(100) చిరస్మరణీయ శతకంతో పాక్ బౌలర్లపై విరుచుకపడ్డాడు. ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా వెరవని బ్రూక్.. అటాకింగ్ గేమ్‌తో.. కీలక భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని కరిగించాడు. విజయానికి పది పరుగుల దూరంలో అతడు ఔటైనా విల్ జాక్స్(28) లాంఛనం పూర్తి చేశాడు. గ్రూప్ బీ నాకౌట్ దశలో రెండు వరుస విజయాలతో ఇంగ్లండ్ సెమీస్‌కు దూసుకెళ్లగా.. పాక్ ఆశలు ఆవిరయ్యాయి. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ నాకౌట్ దశలో చెలరేగి ఆడుతోంది. ఆతిథ్య శ్రీలంకను 51 పరుగులు తేడాతో ఓడించిన.. హ్యారీ బ్రూక్ సేన పాకిస్థాన్‌పైనా ప్రతాపం చూపింది. 165 పరుగుల ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా.. బ్రూక్ క్రీజునంటుకొని చిరస్మరణీయ శతకంతో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పాడు. సామ్ కరన్(16), విల్ జాక్స్(28)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. మ్యాచ్‌ను పాక్ నుంచి లాగేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిల్ సాల్ట్(0)ను అఫ్రిది గో÷-డలెన్ డక్‌గా ఔట్ చేసి షాకిచ్చాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న జోస్ బట్లర్(2)ను, జాకబ్ బెథెల్(8)ను ఔట్ చేసిన అఫ్రిది టాపార్డర్‌ను కూల్చి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలో పడేశాడు. 35కే మూడు వికెట్లు పడిన వేళ.. హ్యారీ బ్రూక్ (100) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై పైచేయి సాధించాడు. బ్యాంటన్ విఫలమైనా.. దూకుడుగా ఆడిన అతడు 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సామ్ కరన్(16) జతగా కీలక భాగస్వామ్యం నెలకొప్పాడు. ఐదో వికెట్‌కు 28 బంతుల్లో 45 పరుగులు జోడించిన ద్వయాన్ని తారీక్ విడదీశాడు. లెగ్ సైడ్‌లో పెద్ద షాట్ ఆడిన కరన్ నేరుగా నవాజ్ చేతుల్లోకి క్యాచ్ ఇచ్చాడు. అనంతరం విల్ జాక్స్(28) జతగా.. బ్రూక్ గెలుపు బాధ్యత తీసుకున్నాడు. మిస్టరీ స్పిన్నర్ తారీఖ్ ఓవర్లో జాక్స్ సిక్సర్, బ్రూక్ ఫోర్ బాదడంతో సమీకరణం 24 బంతుల్లో 27 రన్స్‌కు చేరింది. ఆ తర్వాతి ఓవర్లోనే అఫ్రిదిని ఉతికేస్తూ జాక్స్ ఫోర్.. బ్రూక్ సిక్సర్‌తో శతకం పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాతి యార్కర్‌కు బ్రూక్ బౌల్డయ్యాడు. కానీ, అప్పటికే ఇంగ్లండ్ గెలుపు వాకిట నిలిచింది. 10 పరుగులే అవసరమవ్వగా.. నవాజ్ ఒకే ఓవర్లో జాక్స్, ఓవర్టన్ ఔట్ చేశాడు. ఆఖరి ఓవర్లో 3 రన్స్ కొట్టాల్సి రాగా.. ఆర్చర్ తొలి బంతికే బౌండరీ సాధించగా 2 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ గెలుపొందింది. తొలి ఓవర్లో జోఫ్రా ఆర్చర్ ఐదు పరుగులే ఇవ్వగా.. రెండో ఓవర్లోనే సయీం ఆయూబ్(7)ను ఆర్చర్ ఔట్ చేసి బ్రేకిచ్చాడు. సారథి సల్మాన్ అఘా(5)ను ఓవర్టన్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. అనంతరం ఓపెనర్ ఫర్హాన్(63)తో కలిసి బాబర్ ఆజాం(25) స్కోర్‌బోర్డును నడిపించాడు. వీర్దిదరూ ఆచితూచి ఆడుతూ 46 రన్స్ జోడించారు. బాబర్‌ను బౌల్డ్ చేసి కుదురుకున్న ఈ జోడీని జేమ ఓవర్టన్ విడదీశాడు.




# లక్నో సూపర్ జెయింట్స్

## కొత్త లోగో..జెర్సీ విడుదల

ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్‌పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్రరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ధ్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవో వెల్లడించారు.




# ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి

సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది. సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీఞ) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను. గ్రాఫిక్ ఫొటోలు, అత్యాచార బెదిరింపులను.. బాడీషేమింగ్ కామెంట్లను భరించకలేక ఈ నిర్ణయం తీసుకున్నా. ప్రస్తుతం నన్ను నేను కోల్పోయినట్టుఅనిపించింది' అని బాధతో కూడిన మెసేజ్ పెట్టింది ప్రిన్సీ. మిల్లర్‌తో రీల్ చేసిందని ప్రిన్సీని టా÷-గ్గం÷ట్ చేయడం భావ్యం కాదంటున్నారు పలువురు. 'ఆటగాళ్లకే కాదు అభిమానులకూ క్రీడా స్ఫూర్తి ఉండాల'ని కామెంట్లు పెడుతున్నారు కొందరు. ఇండియా మ్యాచ్ అనంతరం మిల్లర్‌తో ప్రిన్సీ చేసిన రీల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంకా ఉంది.



## షూటింగ్ సమయంలో జరిగిన
# ఒక ఘటన..

గ్లామరస్ హీరోయిన్‌గా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పించే అనుపమ పరమేశ్వరన్ అంటే అందరికీ అభిమానమే. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ ఆమె ఫుల్ బిజీగా ఉన్నారు. మరోవైపు, షూటింగ్ సమయంలో ఆమె జీవితంలో జరిగిన ఒక సంఘటన ఆమెను పూర్తిగా మార్చేసింది. ముఖ్యంగా ఆమె ఆహారపు అలవాట్లను మార్చుకోవడానికి కారణమైన "మటన్ బిర్యానీ" ఉదంతం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.'కార్తికేయ-2' సినిమా షూటింగ్ గుజరాత్‌లో జరుగుతున్న సమయం అది. షూటింగ్ స్పాట్‌లో ఒక చిన్న మేకపిల్ల తిరుగుతుండేది. జంతువులంటే ఎంతో ప్రేమ ఉన్న అనుపమ, ఆ మేకపిల్లతో షూటింగ్ విరామంలో ఆడుకునేవారు. దానికి ఆహారం పెడుతూ, దానితో గడుపుతూ షూటింగ్ విరామ సమయాలను గడిపేవారు.ఓ రోజు మధ్యాహ్నం భోజన సమయంలో చిత్ర యూనిట్ అందరికీ మటన్ బిర్యానీ వడ్డించారు. అనుపమ కూడా ఎంతో ఇష్టంగా ఆ బిర్యానీ తింటున్నారు. అదే సమయంలో ఆమె దగ్గరికి వచ్చిన అసిస్టెంట్.. నవ్వుతూ ఒక మాట చెప్పాడు. "మేడం.. మీరు తింటున్నది మీరు పొద్దున ఆడుకున్న ఆ మేకపిల్లనే" అని అన్నాడు. ఆ మాట వినగానే అనుపమ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తింటున్న ముద్ద కూడా గొంతు దిగలేదు. ఆ విషయాన్ని తట్టుకోలేక ఆమెకు వెంటనే వాంతులు అయ్యాయి. తాను ఎంతో ప్రేమగా ఆడుకున్న మూగజీవాన్ని తన కళ్లముందే చంపి, ఆహారంగా పెట్టారనే విషయాన్ని ఆమె జీర్ణించుకోలేకపోయారు. ఈ సంఘటన అనుపమ మనసుపై ఎంతటి ప్రభావం చూపిందంటే... అప్పటి నుండి ఆమె నాన్-వెజ్ ముట్టడమే మానేశారు. మాంసాహారానికి దూరంగా వుంటున్నారు.

**అనుపమ జీవితాన్ని మార్చేసింది!**
**'కార్తికేయ-2' సినిమా షూటింగ్ సమయంలో ఘటన**
**షూటింగ్ స్పాట్‌లో తిరుగుతున్న మేకపిల్లతో**
**ఆనందంగా గడిపిన అనుపమ**
**ఆ మేకపిల్లతో మధ్యాహ్నం మటన్ బిర్యానీ చేసిన వైనం**
**విషయం తెలిసి వాంతులు చేసుకున్న అనుపమ**
**అప్పటి నుంచి శాకాహారిగా**
**మారిన వైనం**

# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ

## ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం

'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.




## వారణాసి కోసం జార్జియాకు
# మహేశ్ బాబు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా 'వారణాసి' రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.



# గల్లాలు పట్టుకున్న మహేశ్ బాబు, రాజమౌళి

## వారణాసిపై వర్మ ఎఐ వీడియో వైరల్

అసాధ్యాలను సైతం సుసాధ్యం చేస్తోంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). ఏది నిజమో? ఏది అబద్ధమో? తెలుసుకోలేనంతగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తోంది. ఏఐ సహాయంతో సృష్టించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల వేదికగా కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. అచ్చం అలాంటి ఒక వీడియోనే సినీ దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ తాజాగా పంచుకున్నారు. ఇంతకీ అందులో ఏముందో స్టార్ హీరో మహేశ్‌బాబు , అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి గొడవ పడుతున్నట్లు ఉన్న ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'సినిమా ఈజ్ డెడ్' అంటూ వర్మ పంచుకున్న ఈ÷టింగ్ వీడియోపై అనేక కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొందరు ఈ క్రియేటివిటీని మెచ్చుకుంటుంటే, మరికొందరు తప్పుపడుతున్నారు. 'ఏఐతో ఏదైనా సాధ్యమే!' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'వారణాసి ప్రచారం సమయంలో కచ్చితంగా ఈ వీడియోను ప్లే చేస్తా'రని వ్యాఖ్యలు జోడిస్తున్నారు. 'మహేశ్ పాస్‌పోర్ట్ విషయంలోనే ఇద్దరూ గొడవపడుతున్నారు' అంటూ అభిమానులు స్పందించడం గమనార్హం. మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న ఎపిక్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'వారణాసి'. పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా కథా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ ఇటీవల విడుదల చేసిన వీడియో, సినిమాకు సంబంధించి పలు విషయాలను తెలియజేస్తూ ఇచ్చిన ఇంటర్వ్యూలు 'వారణాసి'పై ఆసక్తి పెంచాయి.




# బాలయ్య,పూరి కాంబినేషన్

## మూవీ చేస్తున్నారంటూ టాలీవుడ్ టాక్




టాలీవుడ్‌లో మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న ప్రచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నప్పటికీ, బాలయ్యను స్టైలిష్ మరియు డిఫరెంట్ అవతార్‌లో చూపించడంలో పూరీ విజయం సాధించారు. ఆ సినిమాతో ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని అప్పట్లోనే ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. ఇప్పుడు ఆ బాండింగ్ రెండో సినిమాకు దారితీస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది.ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకపోయినా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్లు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. ఇటీవల కాలంలో కథ ఎంపికలో బాలయ్య చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడి పేరు కంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ జగన్నాథ్ విషయానికి వస్తే, ఆయన ప్రస్తుతం విజయ్ సేతుపతితో ఓ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు. చాలాకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న పూరీ, ఈ సినిమాతో మళ్లీ తన పూర్వ వైభవాన్ని చాటాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే, బాలయ్య?పూరీ కాంబోకు మరింత బలాన్నిస్తుందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలకృష్ణ-పూరీ జగన్నాథ్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తి పెంచుతున్నాయి.

# జోరు మీదున్న కిరణ్ అబ్బవరం



టాలీవుడ్‌లో సక్సెస్ ఒక్కటి పడితే హీరోల మార్కెట్ విలువ ఎలా పెరుగుతుందో మరోసారి చర్చకు దారితీసింది. యువ హీరో కిరణ్ అబ్బవరం. వరుసగా మంచి విజయాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్‌ను ఆస్వాదిస్తున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వచ్చిన 'క', 'కె ర్యాంప్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించడంతో కిరణ్ అబ్బవరం మార్కెట్ గణనీయంగా పెరిగిందని సమాచారం. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలు, అందులో కామెడీ?ఎమోషన్?సెంటిమెంట్ మేళవింపుతో ఆయన ఎంచుకునే స్క్రిప్ట్ నిర్మాతలకు నమ్మకం కలిగిస్తున్నాయంటున్నారు. కిరణ్‌తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారెంటీ' అన్న భావన కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని ఇండస్ట్రీ టాక్. దీంతో ఆయనకు భారీ ఆఫర్లు వస్తున్నాయని ప్రచారం. తాజా సమాచారం ప్రకారం, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ.12 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయిలో పారితోషికం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం మరో రిఫ్రెషింగ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం ఆయన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా, సంగీతాన్ని మణిశర్మ అందిస్తున్నారు. కథను 'బేబీ' ఫేమ్ సాయి రాజేష్ అందిస్తున్నారు. నిర్మాత ÷ూఐఔతో కలిసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోంది. చెన్నై నేపథ్యంగా సాగే ఈ లవ్ స్టోరీలో ఫస్ట్ లవ్, రిలేషన్‌షిప్స్‌లోని కొత్త కోణాన్ని చూపించనున్నట్లు విడుదలైన గ్లింప్స్ సూచిస్తోంది. యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం, సరైన కథల ఎంపికతో ముందుకెళ్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెమ్యునరేషన్ పెంపుపై వస్తున్న వార్తలు నిజమైతే, ఇది ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా మారే అవకాశం ఉంది.మొత్తానికి, వరుస విజయాల జోరుతో కిరణ్ అబ్బవరం టాలీవుడ్‌లో తన మార్కెట్ విలువను మరింత స్టాం÷-రగ్ చేసుకుంటున్నాడని చెప్పవచ్చు.